తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
6 జూన్ 2026
పేజీలు : 08



- ముమ్మర ఏర్పాట్లు.. అధికారులు-ప్రజాప్రతినిధుల సమన్వయం
- ఉప్పల్ భగాయత్‌లో భవన నిర్మాణానికి సర్వం సిద్ధం
- పరిపాలన వికేంద్రీకరణకు కీలక మైలురాయి
- మూసీ ఒడ్డున ఆధునిక సదుపాయాలతో కార్యాలయం

## ప్రజల సమస్యల పరిష్కారానికి
# కొత్త ఊపిరి



### ఎంఎంసీ ప్రధాన కార్యాలయ భవనానికి జూన్ 7న సీఎం శంకుస్థాపన

**ఉప్పల్, జూన్ 5 (జనంసాక్షి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి సంబంధించి ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జూన్ 7న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగనున్న శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత స్థాయిలో సమన్వయంతో పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పరిపాలనా వికేంద్రీకరణకు ప్రతీకగా నిలుస్తున్న ఎంఎంసీ ఏర్పాటు నేపథ్యంలో, దాని ప్రధాన కార్యాలయ భవన నిర్మాణం చారిత్రాత్మక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉప్పల్ నియోజకవర్గంలోని భగాయత్ ప్రాంతంలో మూసీ నది ఒడ్డున నిర్మించనున్న ఈ కార్యాలయం భవిష్యత్తులో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలనా కేంద్రంగా అవతరించనుంది. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు ఏర్పాట్లను పరిశీలించేందుకు ఎంఎంసీ కమిషనర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు నిర్మాణ స్థలాన్ని సందర్శించారు.

కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకుల దృష్ట్యా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, విద్యుత్, తాగునీరు, వేదిక నిర్మాణం, మీడియా సదుపాయాలు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కూడా నిర్మాణ స్థలాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టీఆర్‌డీసీ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నిర్మాణం పూర్తయిన అనంతరం ఎంఎంసీ ప్రధాన కార్యాలయం ఉప్పల్, హబ్సిగూడ, రామంతపూర్, చిలుకనగర్, నాచారం, మల్లాపూర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, కాప్రా తదితర ప్రాంతాల ప్రజలకు పరిపాలనా సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి. ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధి, పట్టణ ప్రణాళిక అమలు, పౌర సేవల అందజేతలో ఈ కార్యాలయం కీలక పాత్ర పోషించనుందని అధికారులు తెలిపారు.

## అడవులను కాపాడుదాం.. భావితరాలకు హరిత భవిష్యత్తును అందిద్దాం

- పర్యావరణ పరిరక్షణకు ఉద్యమంగా మారిన మేఘన ముసునూరి
- జల సంరక్షణ, చెరువుల పునరుద్ధరణలో విశేష కృషి
- యువత, విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం
- ప్రపంచ వేదికలపై తెలంగాణ ప్రతిభకు ప్రతీక
- ఒక మొక్క.. ఒక భవిష్యత్తు అనే సందేశం



వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, కనుమరుగవుతున్న అడవులు, క్షీణిస్తున్న జల వనరులు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్న తరుణంలో ప్రకృతి పరిరక్షణను జీవిత ధ్యేయంగా మార్చుకుని వేలాది మందిలో పర్యావరణ చైతన్యాన్ని నింపుతున్న వ్యక్తిత్వం మేఘన ముసునూరి. విద్యా రంగంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఆమె, ప్రకృతి పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావిస్తూ అడవులు, జల వనరులు, జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు.



## కోహెడలో అంతర్జాతీయ సమీకృత మార్కెట్

### అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్ నిర్మాణం

- మూడు దశల్లో మార్కెట్ నిర్మాణ పనులు
- జనవరి నాటికి మొదటి దశ నిర్మాణ పనులు పూర్తి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

- పిఏసి చైర్మన్ అరికపూడి గాంధీ
- గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో ప్రపంచం అట్టుడికి
- అడవుల సంరక్షణ, మొక్కల నాటకం ప్రధాన లక్ష్యం
- ప్లాస్టిక్ తగ్గించి, చెరువులు కాపాడాలి
- సైకిళ్లు వాడి ఆరోగ్యం, పర్యావరణం రక్షించాలి



## ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% రాయితీ

- రంగారెడ్డి జిల్లాలో పాత్రికేయుల హర్షం
- విద్యాశాఖ ఉత్తర్వులు జారీ
- కలెక్టర్, డీఈఓకు కృతజ్ఞతలు
- యూనియన్ నాయకులు సంతోషం వ్యక్తం



# ఉప్పల్ సాయిబాబా కాలనీలో రూ.84 లక్షలతో డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు

## పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ శ్రీమతి రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, జూన్ 5 (జనం సాక్షి):** ఉప్పల్ డివిజన్ పరిధిలోని సాయిబాబా కాలనీ అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడంతో పాటు మెరుగైన రహదారి సౌకర్యాలు అందించేందుకు రూ.84 లక్షల వ్యయంతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ శ్రీమతి రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. కాలనీలో జరుగుతున్న పనుల పురోగతిని స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించిన ఆమె, నిర్మాణ నాణ్యత, పనుల వేగం, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అధికారులతో చర్చించారు. గతంలో కాలనీలో పర్యటించిన సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని డ్రైనేజీ, రోడ్ల నిర్మాణ పనులు చేపడతామని ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. సాయిబాబా కాలనీలో చాలా కాలంగా వర్షాకాలంలో మురుగునీటి సమస్యలు, రోడ్ల దెబ్బతినడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. డ్రైనేజీ పనులు పూర్తయిన అనంతరం సీసీ రోడ్ల నిర్మాణాన్ని కూడా వేగవంతంగా పూర్తి చేసి కాలనీ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే మా లక్ష్యం. సాయిబాబా కాలనీలో రూ.84 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులు నాణ్యతతో పూర్తి కావాలి. వర్షాకాలం రాకముందే డ్రైనేజీ పనులను పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరాం. త్వరలోనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా ప్రారంభమవుతాయి. కాలనీ ప్రజల సహకారంతో సాయిబాబా కాలనీని అన్ని వసతులు కలిగిన ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతాం" అని అన్నారు. స్థానికులు కూడా కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలకు పరిష్కారం లభిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. పనులు పూర్తయిన తర్వాత కాలనీలో పరిశుభ్రత, రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా కాలనీ అధ్యక్షుడు లెక్కల అంజిరెడ్డి, తుమ్మల దేవిరెడ్డి, సురేష్, రాంచంద్రారెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, సునీత, ప్రమోద, సువర్ణ, సుబ్బారెడ్డి, గణేష్, జంగారెడ్డి, తత్నం, భీమ్‌సింగ్, ఉపేందర్, రాంచంద్ర, మల్లికార్జున్, నర్సింహారెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, లింగంరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అలుగుల అనిల్, లక్ష్మణ్ రెడ్డి, వీరప్ప తదితరులు పాల్గొన్నారు. కాలనీల అభివృద్ధే లక్ష్యంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ సాయిబాబా కాలనీలో చేపట్టిన ఈ పనులు పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు మరింత మెరుగైన జీవన వాతావరణం అందుబాటులోకి రానుంది.

# కోహెడ శ్రీ చైతన్య కళాశాల హాస్టల్‌లో ఇంటర్ విద్యార్థి మృతి



**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 5(జనం సాక్షి ):** నగర శివారులోని కోహెడలో ఉన్న శ్రీ చైతన్య కళాశాల హాస్టల్‌లో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం విద్యార్థి మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. హనుమకొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి దేవేందర్ రెడ్డి (17) హాస్టల్ గదిలో ఉరివేసుకుని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. హయత్‌నగర్ సీఐ నాగరాజ్ గౌడ్ వివరాల ప్రకారం, దేవేందర్ రెడ్డి ఇటీవల ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచాడు. ఈ నెల 2వ తేదీన తండ్రి జలపతి రెడ్డి స్వయంగా కళాశాలలో దింపి వెళ్లినట్లు తెలిసింది. గురువారం రాత్రి స్టడీ అవర్ అనంతరం గదికి వెళ్లిన సహ విద్యార్థులు దేవేందర్ రెడ్డి మరో గదిలో బెడ్‌షీట్, టవల్ సహాయంతో ఉరివేసుకుని ఉండడాన్ని గుర్తించారు. వెంటనే హాస్టల్ వార్డెన్‌కు సమాచారం అందించగా, విద్యార్థిని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విద్యార్థి చదువులో ఎంతో చురుకుగా ఉండేవాడని, అకస్మాత్తుగా ఈ ఘటన జరగడం పట్ల తమకు అనుమానాలు ఉన్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. ఘటన సాయంత్రం జరిగినప్పటికీ కుటుంబ సభ్యులకు ఆలస్యంగా సమాచారం అందించారని వారు ఆరోపిస్తున్నారు. కుటుంబ సభ్యులు కళాశాలకు చేరుకునేలోపే మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించడంపై కూడా వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యార్థి మృతితో కళాశాల యాజమాన్యం ఇతర విద్యార్థులను వారి ఇళ్లకు పంపించినట్లు సమాచారం. ఈ ఘటనపై విద్యార్థి సంఘాల నాయకులు కళాశాల ఎదుట ఆందోళనకు దిగారు. విద్యార్థి మృతికి గల అసలు కారణాలను వెలికితీయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, హయత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యులు, సహ విద్యార్థులు, కళాశాల సిబ్బంది నుంచి వివరాలు సేకరిస్తూ అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# ప్రతి గ్రామములో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**జనంసాక్షి ఫరూఖ్ నగర్** షాద్‌నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బైకని శ్రీనివాస్ యాదవ్ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జిగా హాజరై మండల, మున్సిపాలిటీల పార్టీ సమన్వయ కర్తలు, ముఖ్య నాయువుకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు విస్తృతంగా నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలని సూచించారు. రాష్ట్ర నాయకులు బైకని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, సభ్యత్వ నమోదు కార్యక్రమం పార్టీ సంస్థాగత బలోపేతానికి కీలకమని, నాయకులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను అధిగమించాలని కోరారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ కార్పోరేషన్ చైర్మన్ రాజవరప్రసాద్, మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్, మాజీ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, బీఆర్ఎస్ శ్రేణులు హాజరయ్యారు.

# శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆర్‌బీఓఎల్

## సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు జూన్ 5 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురు ప్రముఖులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌బీఓఎల్ సీఈఓ, కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి స్పీకర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సిములు, తాండూరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బాతుల నాగరాజ్, భద్రేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రీ-ప్రైమరీ తరగతుల కోసం దరఖాస్తులకు ఆహ్వానం

**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 5(జనం సాక్షి ):** విద్యా సంవత్సరం 2026-27కు సంబంధించి అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించనున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో పీఎస్ కోహెడ, పీఎస్ కుంట్లూర్, పీఎస్ పెద్ద అంబర్‌పేట్, పీఎస్ రాగన్నగూడ, పీఎస్ బాటసింగారం, పీఎస్ తట్టి అన్నారం, పీఎస్ పసుమాముల పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన ఇన్‌స్ట్రక్టర్ (టీచర్), ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించారు. ఆసక్తి గల స్థానిక అభ్యర్థులు జూన్ 6 నుంచి జూన్ 10, 2026 వరకు జడ్‌పీహెచ్‌ఎస్ అబ్దుల్లాపూర్‌మెట్‌లో తమ దరఖాస్తులను సమర్పించవచ్చని పేర్కొన్నారు.

అర్హతలు:

ఇన్‌స్ట్రక్టర్ (టీచర్): ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత. ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ (పి టీ టీ )/డీఈడీ (డి ఇ డి ) అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత.

ఆయా: కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత.

గౌరవ వేతనం:

ఇన్‌స్ట్రక్టర్ -- నెలకు 8,000

ఆయా -- నెలకు 6,000

స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని మండల విద్యాధికారి తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గుడిసెవాసులకు జనగణనలో అవకాశం కల్పించాలి



**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 5(జనం సాక్షి ):** కుంట్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని భూదాన భూముల్లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు జనగణనలో అవకాశం కల్పించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నాగోల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. సంపత్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్రచారి, ముత్యాల యాదిరెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, అడ్రస్ ప్రూఫ్‌తో సంబంధం లేకుండా ప్రతి భారత పౌరుడికి జనాభా గణనలో నమోదు అయ్యే హక్కు ఉందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కుంట్లూరు భూదాన భూమిలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న కుటుంబాలకు కూడా జనగణనలో స్వచ్ఛందంగా తమ వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఒకవేళ నమోదు చేయకపోతే అందుకు గల కారణాలను రాతపూర్వకంగా తెలియజేయాలని, లేదా దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను చూపించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వేలాది మంది ప్రజలతో కలిసి రోజువారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన నాగోల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సంపత్, ఈ అంశాన్ని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సీపీఐ నాయకులు తెలిపారు.

## ప్రతి పౌరుడు జనగణన సర్వేకు సహకరించాలి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు జూన్ 5 (జనంసాక్షి)** ప్రతి పౌరుడు 2026 జనగణన సర్వేకు పూర్తిగా సహకరించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కోకాపేటలోని తన నివాసానికి వచ్చిన ఎన్యూమరేటర్లకు స్వయంగా వివరాలు అందించి జనగణన ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, పథకాల రూపకల్పనకు జనగణన డేటా కీలకమని తెలిపారు. జనగణన ద్వారా సేకరించే సమాచారం ఆధారంగానే విద్య, వైద్యం, సంక్షేమ పథకాలకు నిధులు కేటాయిస్తారు. ప్రజలకు విజ్ఞప్తి:.... ఎన్యూమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు సరైన సమాచారం ఇచ్చి బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఇచ్చిన వ్యక్తిగత వివరాలు పూర్తి గోప్యంగా ఉంచుతారని, ఎలాంటి భయం అవసరం లేదని భరోసా ఇచ్చారు.ప్రజాప్రతినిధిగా తానే ముందుగా సహకరించి ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో వివరాలు అందించినట్లు ఎమ్మెల్యే బీఎంఆర్ పేర్కొన్నారు.

## మతిస్థిమితంలేని హరిప్రసాద్ అనే వ్యక్తి కనబడుట లేదు

### హరిప్రసాద్ ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు



**జనంసాక్షి ఫరూఖ్ నగర్** షాద్ నగర్ పట్టణంలోని సీఎస్కే లో నివాసం ఉంటున్న పులిపాటి హరిప్రసాద్ వయస్సు 40 సంవత్సరాలు నిన్న ఉదయం నుండి కనిపించడం లేదు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నిన్న ( గురువారం) గాంధీనగర్ కాలనీలోని భవాని మ్యాచింగ్ సెంటర్(హరి ప్రసాద్ దుకాణం) నుండి ఇంటికి వెళ్తానని చెప్పి బయలుదేరిన హరిప్రసాద్ సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాలేదు.హరి ప్రసాద్ కు మతిస్థిమితం కలదని కుటుంబ సభ్యులు తెలిపారు.హరి ప్రసాద్ ఆచూకీ కోసం అతని అన్న మణికంఠ క్లాత్ స్టోర్ యజమాని పులిపాటి మురళి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.హరిప్రసాద్ ఆచూకీ తెలిసినవారు షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో లేదా సెల్ : 9700 52 55 51 నెంబర్ కు తెలపాలని కుటుంబ సభ్యులు కోరారు.

## ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యం

- కిస్మత్‌పూర్‌లో రూ.48 లక్షల నీటి పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన



**రాజేంద్రనగర్,జూన్5(జనంసాక్షి)** ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రతి ఇంటికి తగిన నీటి సరఫరా చేరేలా మౌలిక వసతుల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం కిస్మత్‌పూర్ సెక్షన్ పరిధిలోని శివాలయ టెంపుల్ నుంచి హిమగిరి నగర్ రోడ్ నెం.07 వరకు త్రాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ ఆధ్వర్యంలో రూ.48 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన నీటి పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల దాహార్తిని తీర్చేందుకు నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపే తం చేసే పనులు చేపడుతున్నామని, కొత్త పైప్‌లైన్ ఏర్పాటుతో హిమగిరి నగర్ పరిసర ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన తాగునీటిని నిరంతరం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జీఎం లక్ష్మి, డీజీఎం జవహర్ అలీతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ రిజర్వ్ ఫారెస్ట్‌లో హై డెన్సిటీ ప్లాంటేషన్

- ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం
- పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరం: ఈటల రాజేందర్



**మేడ్చల్, జూన్ 5 (జనంసాక్షి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని "ప్రకృతి స్ఫూర్తితో -- వాతావరణం కోసం, మన భవిష్యత్తు కోసం" అనే నినాదంతో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ రిజర్వ్ ఫారెస్ట్‌లో హై డెన్సిటీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా అటవీ అధికారి వేణు మాధవరావు, వివిధ మున్సిపల్ చైర్‌పర్సన్లు, జిల్లా స్థాయి అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అతిథులు మొక్కలు నాటి హై డెన్సిటీ ప్లాంటేషన్‌లో పాల్గొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో వృక్షాల పాత్ర అత్యంత కీలకమని, పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొనేందుకు విస్తృత స్థాయిలో వృక్షారోపణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ శాఖ చేపడుతున్న అటవీ సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను ప్రతిబింబించేలా ప్రత్యేక ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. జిల్లాలో అభివృద్ధి చేసిన అర్బన్ ఫారెస్ట్ పార్కులు, హరిత వనాలు, నగర పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్రను ఈ ప్రదర్శనలో వివరించారు. పర్యావరణ పరిరక్షణలో విశేష కృషి చేసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రశంసా పత్రాలు అందజేశారు. అటవీ సంరక్షణ, పచ్చదనం విస్తరణ, హరిత వనాల అభివృద్ధిలో అటవీ శాఖ చేస్తున్న కృషిని అతిథులు అభినందించారు. భావితరాలకు సహజ వనరులను అందించాలంటే పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు సమిష్టి కృషి అవసరమని వక్తలు పేర్కొన్నారు. పచ్చని, పరిశుభ్రమైన, పర్యావరణ అనుకూల తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా కార్యక్రమం ముగిసింది.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ది సిటిజెన్ కౌన్సిల్



**రాజేంద్రనగర్,జూన్5(జనంసాక్షి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ది సిటిజెన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర కాలనీ మైస్వార్ కాలనీ 60 ఫీట్ రోడ్డులో వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ వి.ఎల్. సుభద్రా దేవి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాలనీల్లోని ఓపెన్ స్పేస్‌లు, పార్కుల్లో విస్తృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ది సిటిజెన్ కౌన్సిల్ వ్యవస్థాపకులు ధూళిపాళ సీతారాం, అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణరావు, జనరల్ సెక్రటరీ షేక్ ఆరిఫ్, ఈసీ సభ్యులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా కాలనీల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల చొరవ

- గడ్డం సాయి కిరణ్ ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిలకు కాలనీ వాసుల కృతజ్ఞతలు



**ఉప్పల్ / రామాంతపూర్, జూన్ 5 (జనం సాక్షి):** ప్రజా సమస్యల పరిష్కారంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు స్పందించి సహకరించడం కాలనీల అభివృద్ధికి శుభపరిణామమని వెంకట్ రెడ్డి నగర్, రాంరెడ్డి నగర్, వాసవి నగర్ కాలనీల ప్రతినిధులు పేర్కొన్నారు. కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ, కలుషిత తాగునీరు, అంతర్గత రోడ్ల సమస్యల పరిష్కారానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చూపిన చొరవకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. గడ్డం సాయి కిరణ్ ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, బీజేపీ సీనియర్ నాయకులు, స్థానిక కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు కలిసి ఒక బృందంగా ఏర్పడి ప్రజాప్రతినిధులను కలిసి కాలనీల్లోని సమస్యలను వివరించారు. మొదటగా కాలనీ ప్రతినిధులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మూడు కాలనీల్లో దీర్ఘకాలంగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యలు, మురుగునీటి నిర్వహణ లోపాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యల తీవ్రతను గుర్తించిన ఎంపీ ఈటల రాజేందర్ వెంటనే స్పందించి, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఐఏఎస్‌కు అధికారిక సిఫార్సు లేఖను అందజేశారు. కాలనీల్లో డ్రైనేజీ పనులను అత్యవసరంగా చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆ లేఖలో సూచించారు. అనంతరం కాలనీ ప్రతినిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని కలిసి రాంరెడ్డి నగర్, వాసవి నగర్ ప్రాంతాల్లోని అంతర్గత రోడ్ల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు, ముఖ్యంగా తాగునీటి కలుషిత సమస్యపై వివరించారు. సమస్యల తీవ్రతను విన్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, కేవలం వినతిపత్రం స్వీకరించడమే కాకుండా స్వయంగా కాలనీ ప్రతినిధులను వెంటబెట్టుకుని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయానికి వెళ్లారు.అక్కడ ఎంపీ ఈటల రాజేందర్ ఇచ్చిన సిఫార్సు లేఖతో పాటు, తాను కూడా ప్రత్యేకంగా ప్రతిపాదనలతో కూడిన మరో లేఖను అధికారులకు అందజేశారు. వెంకట్ రెడ్డి నగర్, రాంరెడ్డి నగర్, వాసవి నగర్ ప్రాంతాల్లో కలుషిత నీటి సమస్య తీవ్రంగా ఉందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకుని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల విషయంలో రాజకీయ భేదాభిప్రాయాలకు తావు లేకుండా ప్రజాప్రతినిధులు సమన్వయంతో స్పందించడం అభినందనీయమన్నారు. వేర్వేరు రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు ఒకే లక్ష్యంతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని పేర్కొన్నారు.కాలనీ ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్‌కు, అలాగే స్వయంగా అధికారుల వద్దకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డికి వెంకట్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, రాంరెడ్డి నగర్, వాసవి నగర్ కాలనీల ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం సాయి కిరణ్, వెంకట్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు పిసరి శంకర్, సుదర్శన్ రెడ్డి, ఆవుల సుధాకర్, కాలనీ పెద్దలు, సంక్షేమ సంఘాల సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కోట్ పల్లి మహిళలకు గుడ్ న్యూస్

## 5 ప్రీ-ప్రైమరీ స్కూళ్లలో ఇన్‌స్ట్రక్టర్, ఆయా ఉద్యోగాలు



**కోట్ పల్లి జూన్05(జనంసాక్షి):** చిన్నారుల భవిష్యత్తుకు పునాది వేసే ప్రీ–ప్రైమరీ విద్యను బలోపేతం చేసే దిశగా వికారాబాద్ జిల్లా యంత్రాంగం చర్యలు ముమ్మరం చేసింది. జిల్లా కలెక్టర్ సమగ్ర శిక్ష చైర్మన్ ఆమోదంతో, జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు కోటేపల్లి మండలంలోని 5 ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో ఇన్‌స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టుల భర్తీకి గురువారం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నియామక ప్రక్రియను అత్యంత వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. నోటిఫికేషన్ జారీ అయిన నేటి నుండి అంటే 05-06-2026 నుండి కేవలం 5 రోజుల్లో, అంటే 10-06-2026 నాటికి ఎంపిక ప్రక్రియ అంతా ముగించాలి. అదే రోజు సాయంత్రం 4:00 గంటలలోపు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను మండల కమిటీ ఐజుూ కార్యాలయానికి అందజేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.ఇది పూర్తి స్థాయి ప్రభుత్వ ఉద్యోగం కాదు. సమగ్ర శిక్ష ద్వారా-ూారాజ నిధులతో ప్రతి విద్యా సంవత్సరానికి 10 నెలల కాలానికి మాత్రమే గౌరవ వేతనం పద్ధతిలో నియమిస్తారు.ఇన్‌స్ట్రక్టర్ నెలకు 8,000/- 3-6 ఏళ్ల పిల్లలకు ఆటల ద్వారా బోధన, అభ్యసన కృత్యాలు

ఆయా నెలకు 6,000/- పిల్లల సంరక్షణ, పాఠశాల పరిశుభ్రత, ఇన్‌స్ట్రక్టర్‌కు సహాయం . ఈ పోస్టులకు మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులు.

1. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు: ఇంటర్మీడియట్ (10о2) తప్పనిసరిగా పాస్ కావాలి. అదనంగా జుజుజు/డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ (జ.జు.ం)/ ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసిన వారికి ఎంపికలో మొదటి ప్రాధాన్యత.
2. ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి పాసై ఉండాలి.
3. 18 ఏళ్ళు నిండి 44 ఏళ్లకు మించకూడదు. ాజ/ూ/దీజ/జుూో/దివ్యాంగులకు ప్రభుత్వ నియమాల ప్రకారం వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
4. అభ్యర్థి అదే గ్రామం/వార్డుకు చెందిన వారైతే మొదటి ప్రాధాన్యత. ఆ తర్వాత అదే గ్రామ పంచాయతీ, మండలం, జిల్లా వారికి వరుస క్రమంలో ప్రాధాన్యత ఇస్తారు.

రెండంచెల కమిటీల ద్వారా ఎంపిక జరుగుతుంది.పీజూూ, వీజుూ, కాంప్లెక్స్ ఎచ్‌ఎం, సంబంధిత పాఠశాల ఎచ్‌ఎం ఈ నలుగురు సభ్యులు కలిసి అర్హులైన అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసి ఎంపిక చేస్తారు.కలెక్టర్, అదనపు కలెక్టర్, ఐజుూ, కలెక్టర్ నామినేట్ చేసిన ఒక సభ్యుడు ఈ ప్రక్రియను మొత్తం పర్యవేక్షిస్తారు. ఆసక్తి ఉన్న మహిళలు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో, జిరాక్స్ కాపీల సెట్‌తో నేరుగా కింది పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలవాలి.

1. ప్రీ ప్రైమరీ పాఠశాల, కోట్ పల్లి:ఎచ్‌ఎం – ఉమాదేవి, ఫోన్: 91776 766332. ప్రీ ప్రైమరీ పాఠశాల, కొత్తపల్లి: ఎచ్‌ఎం – యాదమ్మ, ఫోన్: 86889 639223. ప్రీ ప్రైమరీ పాఠశాల, మోత్కుపల్లి ఎచ్‌ఎం – గోపాల్, ఫోన్: 79897 97789
4. ప్రీ ప్రైమరీ పాఠశాల, యన్నారం: ఎచ్‌ఎం – శేఖర్, ఫోన్: 96182 038795. ప్రీ ప్రైమరీ పాఠశాల, రాంపూర్ ఎచ్‌ఎం – విశ్వేశ్వర్, ఫోన్: 79891 27343

1. విద్యార్హతల మెమోలు ఒ సర్టిఫికెట్లు
2. 1వ తరగతి నుండి స్టడీ/బోనాఫైడ్ సర్టిఫికెట్లు
3. కుల, నివాస ధృవీకరణ పత్రాలు
4. ఆధార్ కార్డు
5. 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు

గడువు చాలా తక్కువగా ఉన్నందున అర్హులైన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తక్షణమే తమ దగ్గరలోని పాఠశాల ఎచ్‌ఎంని సంప్రదించాలని మండల విద్యాధికారి కోరారు.

# తల్లి పేరుతో ఒక మొక్క నాటండి: బీజేపీ



**రాజేంద్రనగర్,జూన్5(జనంసాక్షి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 12 సంవత్సరాల విజయోత్సవాల సందర్భంగా బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ ఆధ్వర్యంలో శివరాంపల్లి ప్రజాభవన్ వద్ద "ఏక్ పెడ్ మా కే నామ్" వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణతో పాటు స్వచ్ఛ భారత్ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్, హరికిషన్ జీ, సోల్కర్ రెడ్డి, బండారి బాలకృష్ణ, రాజశేఖర్ రెడ్డి, విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగ్ డీసీ లక్ష్మారెడ్డిని కలిసిన సిటిజన్ కౌన్సిల్ ప్రతినిధులు



**రాజేంద్రనగర్,జూన్5(జనంసాక్షి)** నార్సింగ్ సర్కిల్-45 నూతన డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డిని ది సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి, తాగునీటి సరఫరా తదితర ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన చర్యలు చేపడతానని డీసీ లక్ష్మారెడ్డి హామీ ఇచ్చినట్లు కౌన్సిల్ నాయకులు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

# రాష్ట్ర స్థాయి నృత్య పోటీలలో యాచారం ఎస్ కే డ్యాన్స్ స్టూడియో' విద్యార్థుల ప్రతిభ



**యాచారం, జూన్ 5(జనం సాక్షి )** మహబూబ్‌నగర్ శిల్పారామంలో తిరుపతి రాజు కొరియోగ్రాఫర్ "సాయి డ్యాన్స్ స్టూడియో" ఆధ్వర్యంలో నిర్వహించిన "స్టేట్ లెవల్ నాట్య కళా అవార్డ్స్ అండ్ కాంపిటీషన్స్" లో యాచారానికి చెందిన ఎస్కె డ్యాన్స్ స్టూడియో' విద్యార్థులు ఘన విజయం సాధించారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు డ్యాన్స్ స్టూడియో నుండి తొమ్మిది మంది విద్యార్థులు ఎంపికై, నిన్న జరిగిన తుది పోటీలలో తమ అద్భుతమైన నృత్య ప్రదర్శనతో న్యాయ నిర్ణేతలను ఎంతగానో ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ కొరియోగ్రాఫర్లు 'ఢీ 13' ప్రసాద్ మాస్టర్, కార్తీక్ మాస్టర్, మరియు సాయి మాస్టర్ల సమక్షంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, వారి చేతుల మీదుగానే అవార్డులను అందుకున్నారు.ప్రముఖ నృత్య దర్శకుల చేతుల మీదుగా తమ విద్యార్థులు అవార్డులు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎస్కె డ్యాన్స్ స్టూడియో కొరియోగ్రాఫర్ చిట్టి మాస్టర్ తెలిపారు. యాచారంలో గత మూడేళ్లుగా సమ్మర్ క్యాంప్స్ నిర్వహిస్తున్నామని, మొదటిసారిగా స్టేట్ లెవల్ కాంపిటీషన్స్‌లో పాల్గొని ఇంతటి మంచి గుర్తింపు తెచ్చుకోవడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులను అన్ని రంగాలలో ముందంజలో ఉంచేలా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. తమ పిల్లలు రాష్ట్ర స్థాయి వేదికపై ప్రతిభ చాటి అవార్డులు గెలుచుకోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆనందాన్ని వ్యక్తం చేస్తూ చిట్టి మాస్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొని ప్రతిభ చాటిన విద్యార్థుల్లో అఖిల, శ్రీనిత, శేషిధర్, తమన్, శ్రావ్య, అక్షర, అవంతికా, ముస్కాన్, మరియు రోహిత్ ఉన్నారు.

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం..

- ఆటో డ్రైవర్లకు ఫస్ట్ ఎయిడ్ కిట్ల పంపిణీ
- ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి
- ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్ రాజు



**సికింద్రాబాద్(జనం సాక్షి):** తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ పరిధిలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అపోలో ఆసుపత్రుల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ జీ. శంకర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ఆటో డ్రైవర్లకు ఫస్ట్ ఎయిడ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించడంలో ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించాలని డ్రైవర్లకు వివరించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోండి

- నేటి నుండి ఈనెల 9 వరకు అవకాశం
- మండల విద్యాధికారి హరిలాల్
- మహిళలు అర్హులు



బొంరాస్ పేట, జూన్ 5(జనం సాక్షి):తెలంగాణ ప్రభుత్వము పాఠశాల విద్యాశాఖ మండల పరిధిలోని ఏర్పుమళ్ళ,బొంరాస్ పేట,చౌదర్పల్లి, ఎన్నేపల్లి, తుంకిమెట్ల గ్రామాలలోని ఎంపీ యుపిఎస్ పాఠశాలలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా గుర్తించడం జరిగిందని మండల విద్యాధికారి హరిలాల్ తెలిపారు.మొత్తం 5 పాఠశాలల్లో ఒక ఇన్ స్ట్రక్టర్ (టీచర్),ఒక ఆయా పోస్టుకు అర్హులైన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.నేటి నుంచి ఈనెల 9 వరకు ఆయా పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తు ఫారాలు అందజేయాలని కోరారు.విద్యా అర్హతలు:(ఇన్ స్ట్రక్టర్ ),ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత, 1వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు బోనఫైడ్, నివాస ధ్రువీకరణ పత్రం, ఏదైనా ఈసీఈ, డీఈడీ పూర్తి చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుంది. వయసు 18 నుండి 144 సంవత్సరాల వరకు ఉండాలి. ఆయా పోస్ట్: 7వ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్, 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు బోనఫైడ్, నివాస ధ్రువీకరణ పత్రం,18 నుండి 44 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. దివ్యాంగులకు పది సంవత్సరాల వయోపరిమితి సడలింపు, ఎస్సీ,ఎస్టీ ,బీసీ,ఈబీసీలకు ఐదు సంవత్సరాల సడలింపు, మాజీ సైనిక ఉద్యోగులకు మూడు సంవత్సరాల సడలింపు ఉంటుందన్నారు. ఎంపికలో మొదటి ప్రాధాన్యత ,హెబిటేషన్, గ్రామపంచాయతీ,మండల, జిల్లా ప్రాతిపదికన ఉంటుందన్నారు.అర్హులైన అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, జూన్ 5 (జనం సాక్షి)** ఉమ్మడి హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ నుండి కుమ్మరి కుంట వరకు వరద నీటి కాలువ నిర్మాణ పనులకు సంబంధించి, తన హయంలో మంజూరైన నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులపై మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఉన్నత అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువ నిర్మాణానికి అవసరమైన లెవెల్స్, వరద నీటి ప్రవాహ మార్గాలు, నిర్మాణానికి అవసరమైన స్థలం, ఇతర సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వర్షాకాలంలో రాఘవేంద్ర కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో ఏర్పడుతున్న వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా కాలువ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తన హయంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంజూరు చేయించిన నిధులతో ఈ కీలకమైన వరద నీటి కాలువ నిర్మాణ పనులు చేపట్టబడుతున్నాయని, ఈ ప్రాజెక్టు పూర్తయితే వర్షపు నీరు సాఫీగా కుమ్మరి కుంట వరకు చేరి కాలనీల్లో నీరు నిల్వ ఉండే సమస్యకు గణనీయమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, కాలనీల అభివృద్ధి, వరద సమస్యల నివారణే లక్ష్యంగా ఈ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులతో కలిసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో డి ఈ శివ కృష్ణ , ఏ ఈ సాయి కృష్ణ, జె ఈ బాబు రావు, బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోవింద చారి, ఇట్టబోయిన నర్సింహా, మధు సుధన్ రెడ్డి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం

## జవహర్‌నగర్‌లో 'ఫ్రైడే-డ్రైడే' నిర్వహణ




**జవహర్‌నగర్, జూన్ 5 (జనంసాక్షి):** దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామలింగం ఆధ్వర్యంలో శుక్రవారం జవహర్‌నగర్ డివిజన్ పరిధిలోని శివాజీనగర్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన 'ఫ్రైడే–డ్రైడే' కార్యక్రమంలో భాగంగా దోమల నివారణ, డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. "దోమ పుట్టకుండా -- దోమ కుట్టకుండా" అనే నినాదంతో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి నిల్వ పాత్రలను తరచూ శుభ్రం చేయాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా అధికారులు కాలనీలో పర్యటించి దోమల ఉత్పత్తికి అనుకూలంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. ప్రజలు పరిశుభ్రత పాటిస్తూ దోమల నివారణ చర్యల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈలు అనిల్, భాస్కర్, తిరుపతి రాజు, వార్డు ఎంటమాలజీ సూపర్వైజర్లు శ్రీనివాస్, స్వామి, కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు ప్రజలకు దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ శిరిష కృష్ణారెడ్డి



**శామీర్ పేట్, జూన్ 5(జనం సాక్షి )**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కొరకు పాటు పడాలని అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంతం శిరిష కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రోజు అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్ గడి మలక్ పేట్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవమును పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ కంతం శిరీష కృష్ణారెడ్డి మొక్క లను నాటి అలియాబాద్ మున్సిపాలిటీ ప్రజలకు పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లయొక్క ప్రాధాన్యత వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకట్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు సరసం వనజ అశోక్ రెడ్డి , గూదె వెంకటేశ్ నాయకులు కోడూరి దినేష్,పలు శాఖల అధికారులు, బిల్ కలెక్టర్లు,, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ఎన్నికలను నామినేటెడ్ చేయడం విడ్డూరం

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి..



**శంకర్ పల్లి, జూన్ 05 (జనం సాక్షి)** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ద్వారానే ప్రజాప్రతినిధులు ఎంపిక కావలసి ఉండగా, ప్రభుత్వం నామినేటెడ్ విధానానికి ప్రాతినిధ్యం ఇవ్వడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి అన్నారు.అధికార పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసమే సహకార సంఘాలను తమ ఆధీనంలో ఉంచుకునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఎన్నికలను నిర్వహిస్తే ఓడిపోతామని భయంతోనే ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ విధానాన్ని అమలు చేస్తుందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 330 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా పాత పాలకవర్గాలను రద్దుచేసి నామినేటెడ్ చైర్మన్ లను నియమించాలన్నా ప్రభుత్వ నిర్ణయం విడ్డూరమని, మరియు సొసైటీలో ఘనమైన నిధులు ఉండడంతో పాటు ఎన్నికలు నిర్వహిస్తే ప్రత్యర్థి వర్గాలు గెలిచే అవకాశం ఉందని ఆందోళన అధికార పార్టీ నేతల్లో కనిపిస్తుందని అన్నారు ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తమకు అనుకూల వ్యక్తులను చైర్మన్ పదవులకు నామినేట్ చేసేలా ప్రయత్నాలు సాగిస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు.అయితే రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలను కూడా నామినేటెడ్ ద్వారానే నిర్వహించుకోవాలని వ్యంగంగా వ్యాఖ్యానించారు.

# షాద్‌నగర్ ఎల్ఐసి ఆఫీస్‌ను మెయిన్ బ్రాంచిగా మార్చాలి

- ఈ నెల 17,18 తేదీలలో జరిగే లియాఫీ ఆల్ ఇండియా మహా సభలకు తరలిరండి
- యాఫీ యూనియన్ హైదరాబాద్ డివిజనల్ కౌన్సిల్ అధ్యక్షులు కే సుదర్శనం



**జనంసాక్షి ఫరూఖ్ నగర్** షాద్ నగర్ ఎల్ ఐ సి ఆఫీస్ ను మెయిన్ బ్రాంచి గా మార్చాలని, ఎల్ ఐ సి పాలసీ దారులకు ఏ సమస్య వచ్చిన జడ్చెర్ల వెళ్లాల్సి వస్తుంది కాబట్టి షాద్ నగర్ ఆఫీస్ ను మెయిన్ బ్రాంచిగా మర్చి పాలసి దారులకు అన్ని సర్వీసులు ఇక్కడ కల్పించాలని లియాఫీ యూనియన్ హైదరాబాద్ డివిజనల్ కౌన్సిల్ అధ్యక్షులు కే సుదర్శనం అన్నారు. షాద్ నగర్ పట్టణం లోని హోటల్ క్రితుంగ లో ఎల్ ఐ సి ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లియాఫీ యూనియన్ హైదరాబాద్ డివిజనల్ కౌన్సిల్ అధ్యక్షులు కే సుదర్శనం, ప్రధాన కార్యదర్శి గూడె శీనయ్య, కోశాధికారి దేవేందర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ ఐ సి పాలసీ దారులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై లియాఫీ యూనియన్ పోరాటం చేసిందని వివరించారు. పాలసీల ప్రీమియం పై జి ఎస్టీ ఎత్తివేయడానికి లియాఫీ యూనియన్ ఎన్నో పోరాటాలు చేసిందని, లియాఫీ పోరాట ఫలితమే పాలసీ లపై జి ఎస్టీ ఎత్తివేయడం జరిగిందని వివరించారు. ఏజెంట్ల కు జనరల్ ఇన్సూరెన్సు అందించే విషయంలో లైఫ్ ఇన్సూరెన్సు ఏజెంట్ ఫెడరేషన్ అఫ్ ఇండియా పోరాటమే కీలకమని వివరించారు. ఐక్యతతో ఉంటూ ఉద్యమాలు చేస్తూ ఏజెంట్ల హక్కులు సాధించుకోవాలని వివరించారు. ఈ నెల 17,18 తేదీలలో హైదరాబాద్ పట్టణంలో జరిగే లైఫ్ ఇన్సూరెన్సు ఏజెంట్ ఫెడరేషన్ అఫ్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు అనంతరం లియాఫీ నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. షాద్ నగర్ జడ్చర్ల బ్రాంచి అధ్యక్షులు గా డి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి గా ఎం డి మజర్ అహ్మద్, కోశాధికారిగా జి మల్లికార్జున్, ఉపాధ్యక్షులుగా కేతావత్ రవీందర్,హైదరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షులుగా ఎం సాయిరెడ్డి,డివిజన్ జాయింట్ సెక్రటరీ గా సురేష్ బాబు, బ్రాంచి అడ్వాజరీ కమిటీ సభ్యులుగా ఎల్ మోహన్ రెడ్డి, కమల్ కిషోర్ శర్మ, బ్రాంచి జాయింట్ సెక్రెటరీ గా సత్యం, పీఆర్వో గా కే ఆర్ నరేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా టీ వెంకట్ రంగా రెడ్డి, ఈ సి మెంబర్ గా ఆంజనేయులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఒక్క మొక్క -- భవిష్యత్ తరాలకు గొప్ప వరం

## "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో మొక్కలు నాటిన కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, జూన్ 5 (జనం సాక్షి)**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థ నాయకత్వంలో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా,ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు."ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమం ద్వారా ప్రకృతి పట్ల బాధ్యతాభావం పెంపొందుతుందని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఒక్క మొక్క -- భవిష్యత్ తరాలకు గొప్ప కానుక. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పొరంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు ఇట్టబోయిన నర్సింహా, మధు సుధన్ రెడ్డి, బాలు నాయక్, శంకర్ నాయక్, మొగులయ్య, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు అఖిలేష్, నాయకులు భారత్, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గురుకుల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులు పరిశీలించిన తిరుపతిరెడ్డి



**బొంరాస్ పేట, జూన్ 5 ( జనం సాక్షి):** మండల పరిధిలోని బురాన్ పూర్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న బిసీ గురుకుల పాఠశాల,తుంకీమెట్ల సమీపంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి,కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి పరిశీలించారు.భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని,నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.పనులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.బురాన్ పూర్ చౌరస్తాలో డివైడర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తిరుపతి రెడ్డికి వినతిపత్రం అందజేస్తారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ మొయినాబాద్ మున్సిపాలిటీ కన్వీనర్‌గా ఎండీ.అన్వార్ ఖాన్ నియామకం



**మొయినాబాద్, జూన్05, జనంసాక్షి:** తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు, గౌరవనీయురాలైన శ్రీమతి కల్వకుంట్ల కవితమ్మ గారి ఆశీస్సులతో.. తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా మొయినాబాద్ మున్సిపాలిటీలో మరో ముందడుగు పడింది. ఈ మేరకు తెలంగాణ రక్షణ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి , జిల్లా బిసి విభాగం అధ్యక్షులు శివశంకర్ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుని, మొయినాబాద్ మున్సిపాలిటీ కన్వీనర్‌గా ఎండీ.అన్వార్ ఖాన్ గారిని నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీ కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ.."అస్తిత్వానికి ఆనవాలు.. పోరాటానికి ప్రతిరూపం తెలంగాణ రక్షణ సేన(టిఆర్ఎస్) అని కవితమ్మ గారి నాయకత్వంలో టిఆర్ఎస్ ను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేరువ చేయడమే మా లక్ష్యం అని వారు అన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీలో టిఆర్ఎస్ బలోపేతానికి ఎండీ.అన్వార్ ఖాన్ చురుగ్గా పనిచేస్తారని, సామజిక,రాజీకీయ,అర్థక అసమానతు లేకుండా, అన్ని వర్గాలను, మహిళలను రాజకీయంగా చైతన్య పరుస్తూ, యువతను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతారని ఆశిస్తున్నాం అని వారు అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నూతన పార్టీని ఏర్పాటు చేసిన సందర్భంగా తెలంగాణ రక్షన సేన ఆశయాలను పార్టీ అధినేత్రి కవితమ్మ ప్రకటించిన కీలక హామీలైన పాంచజన్యం పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నూతన కన్వీనర్ పై ఉంది."అని వారు పేర్కొన్నారు. అనంతరం నూతనంగా నియమితులైన ఎండీ.అన్వార్ ఖాన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కవితమ్మ గారికి, జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి ,కుమ్మరిశివశంకర్, బేగరి రాజు గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మొయినాబాద్ మున్సిపాలిటీలో నూతనంగా రాజకీయంగా ఏర్పాటు కాబడ్డ తెలంగాణ రక్షణ సేన జెండాను అటు నాయకులు,కార్యకర్తలు ఇటు ప్రజల సహకారంతో రెపరెపలాడిస్తానని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని ధీమా వ్యక్తం చేశారు.

## మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.1,474 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



**ఉప్పల్, జూన్ 5 (జనం సాక్షి):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలో భారీ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. జూన్ 7న తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రూ.1,474 కోట్ల విలువైన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన జరగనుందని ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ ప్యాకేజీలో భాగంగా ఏటీసీ ప్రాజెక్ట్ కింద ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణానికి రూ.960 కోట్లు కేటాయించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కీలకంగా భావిస్తున్న టీకేఆర్ కళాశాల మీదుగా ఫ్లైఓవర్ నిర్మాణాన్ని రూ.416 కోట్ల వ్యయంతో చేపట్టనున్నారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయితే ఉప్పల్, హబ్సిగూడ, రామంతపూర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.అదేవిధంగా ఉప్పల్ భాగయత్‌లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌కు శాశ్వత కార్యాలయ భవన నిర్మాణం కోసం రూ.98 కోట్లు మంజూరు చేశారు. ఆధునిక సౌకర్యాలతో నిర్మించనున్న ఈ భవనం ద్వారా కార్పొరేషన్ పరిపాలనా కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించబడనున్నాయి. ప్రాజెక్టుల అమలులో భాగంగా భూసేకరణకు కూడా ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించింది. రహదారులు, ఫ్లైఓవర్ల నిర్మాణానికి అవసరమైన భూముల సేకరణ కోసం రూ.559.46 కోట్లు వెచ్చించనున్నారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయి. జూన్ 7న జరగనున్న శంకుస్థాపన కార్యక్రమం ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలవనుంది. ఉప్పల్, హబ్సిగూడ, రామంతపూర్, చిలుకనగర్ తదితర ప్రాంతాల్లో రవాణా, మౌలిక సదుపాయాలు, పరిపాలనా సేవలు మెరుగుపడటంతో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం అందుబాటులోకి రానుంది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ప్రాంతీయ అభివృద్ధికి కొత్త ఊపు లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పార్టీ కోసం కష్టపడి పని చేయండి రానున్నది: టీఆర్ఎస్ ప్రభుత్వం

### టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**మొయినాబాద్, జూన్, జనంసాక్షి:** టీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని రానున్నది. టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. గురువారం మొయినాబాద్ మండల, మున్సిపాలిటీ లోగల ఎన్కేపల్లి, సజ్జన్ పల్లి గ్రామాలకు చెందిన 20 మంది కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలకు చెందిన టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుమ్మరి శివశంకర్, టీఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం నాయకులు బేగరి రాజు, టీఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మున్సిపాలిటీ ఇన్చార్జి ఎండీ.అన్వార్ ఖాన్, మండల ఇన్చార్జి మేకగూడెం బిక్షపతి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలను ప్రణంగంగా పెట్టి తెలంగాణను సాధించిన అమరవీరులను యాది చేసుకొని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్తున్నామని అన్నారు. టీఆర్ఎస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు రానున్న ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రక్షణ సేన ఉచిత విద్య, వైద్య, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం పంచముఖిని చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. పార్టీ కోసం అన్ని విధాల కష్టపడి పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మహ్మద్ నూర్ భాయ్, కావలి శ్రీను ముదిరాజ్, బక్క సురేందర్ రెడ్డి, ఎండీ.యూనిస్, బక్క రవీందర్ రెడ్డి, గాండ్ల సంతోష్ కుమార్, తెలంగాణ జాగృతి మండల అధ్యక్షులు సంగేరి నాగేష్, రాజీరెడ్డి, అమరేందర్ యాదవ్, గోపాల్, కత్తుల నరేందర్, పట్లోళ్ల శ్యామ్ రావు, వడ్డే రాజు, చాంద్ పాషా, కుమ్మరి పవన్ కుమార్, శ్రీకాంత్, శివ, అభిలేష్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి



**చేవెళ్ల, జూన్ 05 (జనంసాక్షి)** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా.మల్గారి వైభవ్ రెడ్డి, చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల అభివృద్ధి పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని గుండం ప్రాంతంలో మొక్కల నాటడం, శ్రమదానం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. వైభవ్ రెడ్డి, చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డిలు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, హరితమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. అలాగే దేశంలోని ప్రతి పౌరుడు తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి వాటిని పెంచాలని సూచించారు. చెట్ల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడబడటంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన జీవన వాతావరణం అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, శర్వలింగం, అడెట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్, జైశంకర్ గౌడ్, రామన్నగూడ కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్, చేవెళ్ల కౌన్సిలర్ మనిషా అనంత్ రెడ్డి, పత్తి సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, చేగురి ప్రవీణ్ రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, పాగా వెంకటేష్, గణేష్, గోవర్ధన్, రవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణ పనులు బంద్

### మేస్త్రీల సంఘం సంక్షేమం కోసం మేస్త్రీలు ఏకం కావాలని పిలుపు



**కాప్రా, జూన్ 5 (జనం సాక్షి):** మేస్త్రీల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ఇంటి నిర్మాణ పనులను బంద్ చేస్తున్నట్లు కాప్రా, కీసర, ఘట్కేసర్ మండలాల మేస్త్రీల సంఘం పిలుపునిచ్చింది. సెంట్రింగ్ కాంట్రాక్టర్ల ధరల పెంపు, ఇతర చర్యలను నిరసిస్తూ పద్మశాలి టౌన్షిప్ లో మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో మూడోరోజు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మేస్త్రీలు పాల్గొని మేస్త్రీల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. అనంతరం పలువురు రాష్ట్రస్థాయి మేస్త్రీలు మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలై భవన నిర్మాణాలు చేపడుతున్న మేస్త్రీలు, బిల్డర్లు నష్టాల పాలవుతున్నారన్నారు. ఇప్పటికే కోట్లల్లో పెట్టుబడి పెట్టిన భవన నిర్మాణం మేస్త్రీలు కట్టిన ఇల్లులు అమ్ముడుపోక అప్పుల ఊబిలో చిక్కుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో సెంట్రింగ్ కాంట్రాక్టర్లు ధరలు పెంచి పనులు నిర్వర్తించకపోవడం దారుణం అన్నారు. అయితే వారి చర్యలకు వ్యతిరేకంగా తాము సైతం తమ పనులను బందు చేస్తున్నామని తెలిపారు. మేస్త్రిల సంఘం తీర్మానించిన ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఎవరు పనులు చేసిన రూ.25 వేలు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. మేస్త్రీల ఐక్యతతోనే సమస్యలను పరిష్కరించుకోవచ్చని పిలుపునిచ్చారు. త్వరలో మేస్త్రి సంఘం కమిటీని ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యచరణను ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సుమారు 500 మంది మేస్త్రిలు పాల్గొన్నారు.

## తుంకిమెట్లలో వెలగని ఐమాక్స్ లైట్లు..

### 163వ జాతీయ రహదారి గుండా అంధకారం



**బొంరాస్ పేట, జూన్ 5(జనం సాక్షి):** హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారి గుండా తుంకిమెట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లు గత వారం రోజుల నుండి వెలగడం లేదని ప్రజలు వాపోతున్నారు.రాత్రి అయ్యిందంటే చాలు చిమ్మ చీకట్లు వెదజల్లుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి ఐమాక్స్ లైట్లు రాత్రిపూట వెలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మహేశ్వరం మండలం కిసాన్ మోర్చా నూతన కమిటీ



**మహేశ్వరం,జూన్5(జనంసాక్షి):** మహేశ్వరం మండలం బీజేపీ పార్టీ కిసాన్ మోర్చా మండల కమిటీని బీజేపీ మండల అధ్యక్షుడు యాదిష్ ఆదేశాల మేరకు కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎర్ర పాండు శుక్రవారం ప్రకటించారు.మండల ఉపాధ్యక్షులుగా చిందం జంగయ్య, బండ మహేందర్, తలారి రమేష్, కాట్రావత్ సూర్య, ప్రధాన కార్యదర్శులుగా బుగ్గని దేవేందర్, గుర్రంపల్లి మల్లేష్, కార్యదర్శులుగా వేరేటి అరవింద్, బండారి బాలరాజ్, పులిమామిడి సత్యనారాయణ గౌడ్, జైతారం రవీందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కొత్తపల్లి నందు, నందుపల్లి ప్రవీణ్ ను ప్రకటించారు.

## భారీగా పెరిగిన భూముల మార్కెట్ రేట్లు




**జిల్లేడు చౌదరిగుడా (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూముల మార్కెట్ రేట్లను భారీగా పెంచింది ఇందులో భాగంగా జిల్లేడు చౌదరిగుడా మండల పరిధిలో ఉన్న భూముల మార్కెట్ రేట్లు బాగా పెంచారు. జిల్లేడు చౌదరి గూడ మండల పరిధిలో ఉన్నా పెద్ద రెవిన్యూ గ్రామాలు జిల్లేడు,గుర్రంపల్లి, తుమ్మలపల్లి, ఇంద్రనగర్, పదిలక్షలకు పెంచగా. పెద్ద ఎల్కిచర్ల నాలుగు లక్షల యాభై వేలు, ఏదిరా ఏడు లక్షల యాభై వేలు పెంచారు. దీంతో రైతులు కంగు తింటున్నారు ఒకపక్క రియల్ ఎస్టేట్ పడిపోవడం భూముల మార్కెట్ రేట్లు పెరగడం చూస్తుంటే ఏంచేయాలో అర్థంకాని దుస్థితి ఏర్పడింది.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



**చేవెళ్ల, జూన్ 05 (జనంసాక్షి)** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావా లని ఎమ్మెల్యేప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్లు ప్రాణవాయువును అందించడమే కాకుండా పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఒక్క మొక్క నేడు నాటితే, రేపటి తరాలకు అది జీవనాధారంగా మారుతుంది అని ఆయన పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, కమిషన్ బి. యాదగిరి, కౌన్సిలర్ లు బండారి శైలజాఆగి రెడ్డి, సుచితబల్వంత్ రెడ్డి, మాధవియాది రెడ్డి, కల్యాణి యాదగిరి, దావల్గారి గోపాల్ రెడ్డి, పైండ్ల మధుసూధన్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, నాయకులు మధుసూదన్ గుప్తా, పడాల ప్రభాకర్, నడిమొల్ల శంకర్, టేకులపల్లి శ్రీనివాస్, ఏర్ర మల్లేష్, కర్నె శివప్రసాద్, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గంలోని హౌసింగ్, రెవెన్యూ పరిష్కరించాలి

### మంత్రి పొంగులేటికి వినతి..ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా , జూన్ 5 (జనం సాక్షి ):** రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు గృహ వసతి కల్పన, పెండింగ్‌లో ఉన్న హౌసింగ్ సమస్యల పరిష్కారం, భూ సంబంధిత అంశాలు, రెవెన్యూ సమస్యలు, ప్రజల నుంచి వచ్చిన వినతులపై మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మంత్రి సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య
- అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు




**మొయినాబాద్, జూన్ 05, జనంసాక్షి:** పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులందరికి ప్రభుత్వం ద్వారా సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మొయినాబాద్ రైతు వేదికలో తహసిల్దార్ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో మొయినాబాద్ మండలం, మున్సిపాలిటీలోని సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని అర్హులందరికి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని చేవెళ్ల నియోజకవర్గంలోని అర్హులందరికి ప్రభుత్వ సహాయం సంక్షేమ పథకాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. మొయినాబాద్ మండల, మున్సిపాలిటీలో 47 మందికి కళ్యాణలక్ష్మి, 17 మందికి షాదీముబారక్ మొత్తం 64 మందికి 64,01,024 రూపాయల చెక్కులను అందించడం జరిగిందన్నారు.

### సీఎం సహాయ నిధి పేదలకు వరం

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం అందించడం ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ప్రమాదాల్లో ఆసుపత్రి పాలైన అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ, మండల పరిధిలో 22 మందికి 10.60 లక్షల చెక్కులను అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల, రైతు సంక్షేమ ప్రభుత్వం అని తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం ప్రతి కుటుం బానికి ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ షాబాద్ సోనియాదర్శన్, మండల తహసిల్దార్ గౌతమ్కుమార్, పీఏసిఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, మండల అభివృద్ధి అధికారి హిమబిందు, ఎంపీవో వెంకటేశ్వర్రెడ్డి, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాడి రాజేందర్రెడ్డి, టిపిసిసి కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, మాజీ జెడ్పిటిసి కాలె శ్రీకాంత్, నాయకులు గడ్డం వెంకట్రెడ్డి, పట్నం రాంరెడ్డి, రామకృష్ణాగౌడ్, సర్పంచ్లు మద్యపాగ కృష్ణ, రంగారెడ్డి జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ మహేందర్ ముదిరాజ్, హనుమంతుయాదవ్, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే బిఆర్ఆర్ ఫౌండేషన్' లక్ష్యం

- వేసవి క్రీడా శిక్షణా శిబిర ముగింపు వేడుకల్లో చైర్మన్ బూడిది రాంరెడ్డి
- 170 మంది బాలబాలికలకు ఉచితంగా క్రీడా దుస్తుల పంపిణీ




**ఇబ్రహీంపట్నం, జూన్ 5(జనం సాక్షి ):** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి, వారిని ప్రోత్సహించడమే బిఆర్ఆర్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని ఫౌండేషన్ చైర్మన్ బూడిది రాంరెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో, పిడి రాజు నేతృత్వంలో మే 1వ తేదీ నుండి జూన్ 5వ తేదీ వరకు నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణా శిబిరం (సమ్మర్ కోచింగ్ క్యాంప్) శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి బీ== ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బూడిది రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్యాంపులో శిక్షణ పొందిన 170 మంది బాలబాలికలకు ఆయన తన సొంత ఖర్చులతో ఉచితంగా క్రీడా దుస్తులను (టీ-షర్టులు, నిక్కర్లు) పంపిణీ చేశారు. అనంతరం బూడిది రాంరెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ విద్యార్థుల్లో అద్భుతమైన ప్రతిభ దాగి ఉవుందని, సరైన ప్రోత్సాహం అందిస్తే వారు జాతీయ స్థాయికి ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని ఇవ్వడమే కాకుండా, జీవితంలో క్రమశిక్షణను నేర్పుతాయని విద్యార్థులకు హితవు పలికారు. క్యాంప్ నిర్వాహకులు పిడి రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా ప్రతి ఏటా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 170 మంది విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో ఆటల్లో ఉత్సాహంగా శిక్షణ పొందడం సంతోషంగా ఉందన్నారు. నెల రోజుల పాటు అనుభవజ్ఞులైన కోచ్‌లు విద్యార్థులకు క్రీడా మెళకువలను నేర్పించారని వివరించారు. గ్రామీణ పిల్లల కోసం ఇంత మంచి శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు, క్రీడాకారులకు అండగా నిలిచిన దాత బూడిది రాంరెడ్డికి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా కోచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్



**కాప్రా, జూన్ 5 ( జనం సాక్షి ) :** కాప్రా డివిజన్ శ్రీ చక్ర కాలనీలో రూ 25.3 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులు మాజీ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాప్రా డివిజన్లోని ప్రతి కాలానికి మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం డిఎల్ఆర్ ఎంక్లేవ్ కాలనీలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా డిఎల్ఆర్ ఎంక్లేవ్ కాలనీలో మొక్కలు నాటారు. పర్యావరణాన్ని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చురు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్ కొబ్బనూరి నాగ శేషు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీ పూర్ణ యాదవ్, కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, జి సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, వినయ్, మనోజ్ కుమార్ , యూబిడి వింగ్ ఫీల్డ్ అసిస్టెంట్ జి అజయ్ కుమార్, శ్రీచక్ర కాలనీ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు జార్జ్ పెలెక్స్, డా సురేష్ సభ్యులు పాల్గొన్నారు.

## చింతల రవి కుమార్ చొరవతో ఏరియా హాస్పిటల్‌లో సిటీ స్కాన్ సేవలు



**హయత్ నగర్, జూన్ 5 (జనం సాక్షి)** వనస్థలిపురం లోని ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ లో గత పది రోజుల క్రితం వనస్థలిపురం డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవి కుమార్ ఆధ్వర్యంలో సిటీ స్కాన్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే హాస్పిటల్ సూపరింటెండెంట్ నాగేందర్ తో ఫోన్‌లో మాట్లాడి, సిటీ స్కాన్ పరికరాన్ని త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించడం జరిగింది. దీని ఫలితంగా గత ఆరు నెలలుగా వినియోగంలో లేకుండా ఉన్న సిటీ స్కాన్ యంత్రం నేడు ప్రజలకు అందుబాటులోకి రావడం జరిగిందని వనస్థలిపురం డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవి కుమార్ ఆధ్వర్యంలో చేసిన నిరంతర కృషికి, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చొరవతో పాటు హాస్పిటల్ సూపరింటెండెంట్ నాగేందర్ సహకారం తోడవడంతో ఈ సేవలు పునఃప్రారంభం కావడం ఎంతో అభినందనీయమని బి.ఆర్.ఎస్ నాయకులు పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిటీ స్కాన్ పరీక్షలకు వేల రూపాయలు ఖర్చవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఈ సేవలు ఉచితంగా ప్రజలకు అందుబాటులోకి రావడం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం మరియు మెరుగైన వైద్య సేవల కోసం బి.ఆర్.ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. సిటీ స్కాన్ సేవలను తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, హాస్పిటల్ సూపరింటెండెంట్ నాగేందర్, వైద్య సిబ్బందికి బి.ఆర్.ఎస్ నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ లాగోని శ్రీధర్ గౌడ్, దూసరి మధుగౌడ్, డివిజన్ బి.ఆర్.ఎస్ మహిళా అధ్యక్షురాలు లత ఆనంద్‌రాజ్, కిషోర్ కుమార్, విజయ్, మహిళా నాయకులు పద్మ, శ్రీలత, వెన్నెల, మమత, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు




**హయత్ నగర్, జూన్ 5 (జనం సాక్షి)** సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిహెచ్ఎంసి నాగోల్ సర్కిల్, వీరన్న గుట్టలోని ఓపెన్ జిమ్ వద్ద కాలనీ అధ్యక్షుడు నరసింహ యాదవ్ అధ్యక్షతన కాలనీలో పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా నిర్వహించిన కార్యక్రమానికి అర్బన్ బయోడైవర్సిటీ మేనేజర్ శ్రీనివాసచారి, సీడ్ స్వచ్ఛంద సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎస్. నాగ బ్రహ్మాచారి లు ముఖ్య అతిథులుగా హాజరై, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ జరగాలంటే ప్రతి ఒక్కరి బాధ్యత అవసరం. కాలనీలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని జాగ్రత్తగా కాపాడితే భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యం, స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం అందించవచ్చని తెలిపారు. ఎస్. నాగ బ్రహ్మాచారి మాట్లాడుతూప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాలనీలో నాటిన ప్రతి మొక్కను కాపాడాలని కోరారు. రాబోయే ఎలీనో వంటి వాతావరణ విపత్తుల గురించి హెచ్చరించారు. వాతావరణ మార్పుల వల్ల భవిష్యత్తులో అనేక సమస్యలు ఎదురవుతాయని, కాబట్టి అందరూ పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టి మొక్కలు నాటడంతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి భూమిని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ సీడ్ స్వచ్ఛంద సంస్థ ఈ కార్యక్రమాన్ని అందించినందుకు అభినందనలు తెలిపారు. ఓపెన్ జిమ్ వద్ద నాటుతున్న మొక్కల నిర్వహణలో కాలనీవాసులు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ మొక్కలు భవిష్యత్తులో పెద్ద చెట్లుగా మారి, భావితరాలకు పచ్చదనం, చల్లదనం, మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ అనేది అందరి బాధ్యత అని, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా భూమిని కాలుష్యం నుండి కాపాడుకోవచ్చని ఈ కార్యక్రమం ద్వారా సందేశం తెలిపారు. ఈ కార్యక్రమానికి రవి సీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాజ్యలక్ష్మి, రమేష్ చారి, నరేష్, కాలనీవాసులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మధ్య దళారీలను నమ్మి మోసపోవద్దు

### మల్కాజ్గిరి జిల్లా ఆర్డీవో శ్యాం ప్రకాష్



**నిజాంపేట్ జూన్ 5( జనం సాక్షి)** కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పరిధిలో వ్యవసాయ సాగు కోసం రైతుల కు కేటాయించిన అసైన్డ్ ల్యాండ్ ఇటీవల కొంతకాలంగా రైతులు కొంతమంది దళారీల మధ్యవర్తిత్వంతో విక్రయాలు జరుగుతున్నాయని, ఎట్టి పరిస్థితులలో మధ్య దళారీల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం భూమికి బదులుగా స్థలం కేటాయించే విధంగా సహకరిస్తుందని మల్కాజ్గిరి జిల్లా ఆర్డీవో శ్యాం ప్రకాష్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మండలం పరిధిలోని సర్వేనెంబర్ 453, 454 లో గల ప్రభుత్వం గత 50 సంవత్సరాల క్రితం రైతుల సాగు కోసం అసైన్డ్ ల్యాండ్ రైతులకు కేటాయించి వ్యవసాయం చేసుకునేందుకు 328 మంది రైతులకు అందజేసింది. అట్టి భూమిలో కొంతమంది రైతులు వారి వ్యవసాయానికి అనుగుణంగా సాగునీరు కొరతతో కొంతమంది రైతులు కొంతకాలంగా వారి పట్టా భూమి ఇతరులకు లీజులకు, విక్రయాలకు చేస్తుండడంతో ప్రభుత్వం ఒకానొక దశలో స్వాధీన పరచుకోవడానికి ప్రయత్నించింది. గతంలో ఈ భూములపై గత కలెక్టర్ కు దుండిగల్ తాసిల్దార్ రైతులతో అభిప్రాయ సేకరణ చేసి పూర్తి ఆధారాలతో వివరించడం జరిగింది. ఇటీవల ప్రభుత్వం అసైన్డ్ ల్యాండ్ విషయంలో రైతులకు న్యాయం జరిగే విధంగా పరిష్కరించాలని కోరుతూ గత కొన్ని రోజులుగా స్థానిక కాంగ్రెస్ నాయకులు అధికారుల ను కోరడంతో ప్రభుత్వం నుంచి ఎట్టకేలకు రైతుల అభిప్రాయ సేకరణలు చేసి నివేదిక అందజేయాలనే ఆదేశాలతో ల్యాండ్ పూలింగ్ పై ఆర్డీవో శ్యాంప్రసాద్, తాసిల్దార్ రాజేశ్వర్ రెడ్డి ల ఆధ్వర్యంలో దుండిగల్ లో శుక్రవారం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ ఆర్డిఓ మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ భూమి ప్రభుత్వం ఏ విధంగా తీసుకునే తీరుపై రైతులు వారి పలు అభిప్రాయాలు అధికారులకు రైతులు వ్రాత పూర్వకంగా తెలియజేస్తే, పై అధికారులకు పంపించి తెలియపరచడం జరుగుతుందని తెలిపారు. ల్యాండ్ పూలింగ్ ఇచ్చే విషయంలో ముఖ్యంగా రైతుల ఒకటిన్నర ఎకరా భూమి లో ,అర ఎకరం తమకు చెందేలా ఉండాలని సానుకూలంగా స్పందిస్తూ రైతుల అభిప్రాయపరంగా తెలియజేశారు. వారి రైతులు, నాయకులు ప్రజలు అధికారుల దృష్టికి అభిప్రాయాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర క్యాంపెనింగ్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ లద్దిపీర్ల నర్సింగ్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిన్నంగి వెంకటేశం, మాజీ సర్పంచ్ కావలి గణేష్, స్థానిక నాయకులు మండల ఆర్ ఐ రవికుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో విజయవంతంగా ముగిసిన సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్స్--2026

### 300 మంది విద్యార్థులకు ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ..




**సికింద్రాబాద్(జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్స్--2026 కార్యక్రమం శుక్రవారం ముగిసింది. దేశ, విదేశాలకు చెందిన 50కిపైగా విద్యాసంస్థల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్, 3డీ ప్రింటింగ్, స్మార్ట్ గ్రిడ్స్, ఎలక్ట్రిక్ వెహికల్స్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వీఎల్ఎస్ఐ, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఐఓటీ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించారు. అడ్వాన్స్డ్ ఏఐ రంగంలో 12 వారాల ప్రత్యేక ఇంటర్న్‌షిప్ కార్యక్రమం కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఓయూ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం అధ్యాపక బృందం, కోఆర్డినేటర్లు, పరిశోధక విద్యార్థుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూసీఈ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. మంగు తదితరులు పాల్గొన్నారు

## గాంధీలో నిలకడగా ఇద్దరు ఎబోలా అనుమానితుల ఆరోగ్యం

**సికింద్రాబాద్(జనంసాక్షి):** సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో ఇప్పటివరకు రెండు ఎబోలా అనుమానిత కేసులు నమోదైనట్లు నోడల్ అధికారి డాక్టర్ వంశీ కృష్ణ తెలిపారు. గత రెండు రోజులుగా చికిత్స పొందుతున్న మొదటి రోగితో పాటు గురువారం రాత్రి జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రి నుంచి వచ్చిన సూడాన్ దేశస్థుడు అబ్దుల్ రఫీ (23) ఆరోగ్యం ప్రస్తుతం స్థిరంగా ఉందన్నారు. బాధితుడితో వచ్చిన అటెండర్‌కు ఎలాంటి లక్షణాలు లేకపోవడంతో హోమ్ ఐసోలేషన్‌లో ఉండాలని సూచించామన్నారు. వీరిద్దరి నుంచి సేకరించిన నమూనాలను సీసీఎంబీకి పంపించామని, అవసరమైతే పుణేలోని వైరాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు పంపుతామని పేర్కొన్నారు. ఆఫ్రికా దేశాల నుంచి వచ్చిన బాధితులతో నేరుగా సన్నిహితంగా ఉంటే తప్ప ఈ వ్యాధి సోకదని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని ఆయన భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించడం, చేతులు కడుక్కోవడం వంటి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు.

## ప్రకృతి స్ఫూర్తితో భవిష్యత్తు కోసం కృషి చేయాలి

- కార్మిక శాఖ కార్యదర్శి హరి చందన...
- ఇఫ్లూలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు....



**సికింద్రాబాద్(జనంసాక్షి):** ప్రకృతి స్ఫూర్తితో వాతావరణ పరిరక్షణ,భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని తెలంగాణ ప్రభుత్వ కార్మిక,ఉపాధి,శిక్షణ, ఫ్యాక్టరీల శాఖ కార్యదర్శి డి. హరిచందన పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ లో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇఫ్లూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.నాగరాజు, హరిచందన కలిసి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. హరిచందన మాట్లాడుతూ.. చిన్న చిన్న ప్రయత్నాలే పెద్ద మార్పులకు నాంది పలుకుతాయని పేర్కొన్నారు. అభివృద్ధి,పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను సాధించే విధానాలే నేటి అవసరమన్నారు. వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించేందుకు ప్రతి వ్యక్తి తన వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. అధ్యక్ష ప్రసంగంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజు మాట్లాడుతూ ఇఫ్లూ హరిత ప్రాంగణనిర్మాణం, పర్యావరణ చైతన్య విస్తరణకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో అవగాహన పెరిగినా, కార్యాచరణలో ఇంకా వేగం అవసరమని అభిప్రాయపడ్డారు. పర్యావరణపరిరక్షణ కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణ కూడా ప్రధాన సవాలుగా మారిందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. పర్యావరణ బాధ్యత, వాతావరణ మార్పులు, సుస్థిర భవిష్యత్తు నిర్మాణంపై అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రత్యేక సదస్సు ,మొక్కల నాటే కార్యక్రమం ద్వారా పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడంలో ఇఫ్లూ తన నిబద్ధతను మరోసారి చాటుకుంది.

## ఉద్యోగ ఇంటర్వ్యూకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన మహిళ అదృశ్యం



**పోచారం, జూన్ 5 (జనం సాక్షి):** ఉద్యోగ ఇంటర్వ్యూకు హాజరవుతున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి వెళ్లిన ఓ మహిళ ఆచూకీ లేకపోవడంతో భర్త పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటనకు సంబంధించి ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అన్నోజిగూడ ఆర్‌జీకే కాలనీకి చెందిన నడింపల్లి సురేష్ వర్మ (44) తన భార్య నాగేశ్వరి (36)తో కలిసి నివాసం ఉంటున్నారు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. నాగేశ్వరి గత రెండేళ్లుగా అన్నోజిగూడలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో హౌస్‌కీపింగ్ ఉద్యోగిగా పనిచేసి, నెల రోజుల క్రితం ఉద్యోగం మానేసి ఇంటి వద్దే ఉంటున్నారు. ఈ నెల 2వ తేదీన సురేష్ వర్మ పనికి వెళ్లిన అనంతరం మధ్యాహ్నం సమయంలో నాగేశ్వరి ఉద్యోగ ఇంటర్వ్యూకు వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులకు తెలిపి, ఒక బ్యాగ్ తీసుకుని ఇంటి నుంచి వెళ్లినట్లు సమాచారం. అనంతరం సురేష్ వర్మ ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత భార్యను సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉన్నట్లు గుర్తించారు. కుటుంబ సభ్యులు, బంధువులు పలుచోట్ల వెతికినా నాగేశ్వరి ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# నిషేధిత ప్లాస్టిక్‌పై ఉక్కుపాదం వేస్తాం

### మున్సిపల్ కమిషనర్ యాదగిరి



**చేవెళ్ల, జూన్ 05 (జనంసాక్షి)** పర్యావరణ పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు మున్సిపాలిటీ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ యాదగిరి తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్ల వాడకం, విక్రయాలపై నిషేధం అమలులో ఉందన్నారు. కిరాణా దుకాణాలు, మార్కెట్లు, హోటళ్లు, ఫంక్షన్ హాళ్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధిస్తామని చెప్పారు. పదేపదే తప్పిదాలకు పాల్పడే వ్యాపార సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వచ్ఛమైన చేవెళ్ల కోసం వస్త్ర, కాగిత సంచుల వంటి ప్రజలు, వ్యాపారులు ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణ రహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని, స్వచ్ఛమైన పట్టణ నిర్మాణానికి సహకరించాలని వ్యాపారులకు సూచించారు.

## కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా: తోట లక్ష్మీకాంతరెడ్డి



**అల్వాల్, మే 5(జనంసాక్షి):** కాలనీల్లోని ప్రజా సమస్యల పరిష్కారానికి, మౌలిక వసతుల కల్పనకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి తోట లక్ష్మీకాంతరెడ్డి కోరారు. అల్వాల్ సర్కిల్ బొల్లారం డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్ కాలనీలో ఆయన మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ.. కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. స్థానిక సమస్యలపై అధికారులతో మాట్లాడి, వీలైనంత త్వరగా పరిష్కారం దొరికేలా చూస్తామని స్థానికులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, రాజసింహారెడ్డి, లడ్డు రెడ్డి, శ్రీశైలం యాదవ్, దిడ్ల స్వామి, సంపత్ యాదవ్, వెంకటేష్ గౌడ్, కొండల్ రెడ్డి, కాలనీవాసి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బృందావన్ నగర్‌లో డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అల్వాల్, జూన్ 5(జనంసాక్షి):** కాలనీల్లోని డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్లు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. వెంకటాపురం డివిజన్ బృందావన్ నగర్ కాలనీలో రూ. 15.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. స్థానికంగా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయిస్తానని కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం వెంకటేష్, మేనేజర్ రమేష్, నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, విజయశేఖర్, మోసిన్, ప్రభాకర్, సురేష్, కాలనీవాసులు కరుణాకర్, రాజేష్, శశాంక్, శ్రీనివాస్, వెంకటేశం, స్వామి యాదవ్, రజిని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత

### దుండిగల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్ వెంకటమణికరణ్




**నిజాంపేట్ జూన్ 5( జనం సాక్షి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దుండిగల్ సర్కిల్ నర్సరీలో శుక్రవారం మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. దుండిగల్ సర్కిల్ పరిధిలోని నర్సరీలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషిని చాటిచెప్పారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకం వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు మనకు ప్రాణవాయువును అందించడమే కాకుండా వాతావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు జీవవైవిధ్యాన్ని కూడా పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విభాగం డిప్యూటీ ఇంజనీర్ శ్రీ అన్వేష్ రెడ్డి , అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్ కుమార్ , యు బి డి రఘువీర్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్ సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణంపై బాల్య దశలోనే అవగాహన పెంచుకోవాలి

### శ్రీ రామకృష్ణ సేవాసమితి ప్రోగ్రాం కన్వీనర్ కేవియం వెంకట్




**తాండూరు జూన్ 5(జనంసాక్షి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం, మంబాపూర్ గ్రామంలోని శ్రీ శారద విద్యా మందిర్ పాఠశాల ప్రాంగణంలో పర్యావరణ దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామకృష్ణ సేవా సమితి ప్రోగ్రామ్ కన్వీనర్ కేవిఎం వెంకట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల కరస్పాండెంట్ సంతోష్, కేవిఎం వెంకట్ మరియు విద్యార్థులు కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న కేవిఎం వెంకట్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. బాల్యదశ నుంచే పర్యావరణం పట్ల ప్రేమను కలిగి ఉండటం, ప్రకృతిని గౌరవించడం భారతీయుల సంస్కృతి. విద్యార్థులు మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, భూమిని కాలుష్య రహితంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.సర్టిఫికెట్ల ప్రదానం...ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణం పట్ల విద్యార్థుల్లో చైతన్యం నింపారు. ఇందులో భాగంగా సుమారు 40 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శారద విద్యా మందిర్ ప్రిన్సిపల్ సంతోష, పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మల్లికార్జుననగర్‌లో డ్రైనేజీ పనుల పరిశీలన: మాజీ కార్పొరేటర్ శాంతి



**అల్వాల్, మే 5(జనంసాక్షి):** కాలనీల్లో పరిశుభ్రతను కాపాడటంతో పాటు మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. అల్వాల్ డివిజన్ పరిధిలోని దేవుని అల్వాల్, మల్లికార్జుననగర్ కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను శుక్రవారం ఆమె స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. కాలనీల అభివృద్ధికి స్థానికులు సైతం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అరుణ్, యాదగిరి గౌడ్, సాజిద్, ఇబ్రహీం, కాలనీవాసులు శ్రీనివాస్, సాయి కిరణ్, ముత్యందర్ రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ సర్కిల్ 59 లో జోనల్ కమిషనర్ సమీక్ష సమావేశం



నిజాంపేట్ జూన్ 5( జనం సాక్షి)**దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, ఐఏఎస్ సెన్సస్, ఇంజినీరింగ్, శానిటేషన్ టౌన్ ప్లానింగ్ విభాగాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమీక్ష సమావేశంలో భాగంగా సెన్సస్ కార్యక్రమ పురోగతిపై నోడల్ అధికారులు , సూపర్వైజర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సెన్సస్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు చేశారు. అదేవిధంగా ఫీల్డ్ ఎంక్వయిరీ నిర్వహించి సేకరించిన వివరాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు మార్గదర్శకాలు అందించారు.ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. వర్షాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే టెండర్లు పూర్తయిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.టౌన్ ప్లానింగ్ విభాగం సమీక్షలో భాగంగా వర్షాకాలంలో ప్రమాదకర పరిస్థితులు తలెత్తకుండా సెల్లార్లను గుర్తించి సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే శిథిలావస్థకు చేరుకున్న భవనాలు ఇళ్లను గుర్తించి, ప్రజల భద్రత దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.శానిటేషన్ విభాగానికి సంబంధించి ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని, పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్ , డిప్యూటీ ఇంజనీర్లు, పాపమ్మ , అన్వేష్ రెడ్డి , అసిస్టెంట్ ఇంజనీర్ సురేందర్ నాయక్ , అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.**

# అడవులను కాపాడుదాం.. భావితరాలకు హరిత భవిష్యత్తును అందిద్దాం

### పర్యావరణ పరిరక్షణకు ఉద్యమంగా మారిన మేఘన ముసునూరి

- జల సంరక్షణ, చెరువుల పునరుద్ధరణలో విశేష కృషి
- యువత, విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం
- ప్రపంచ వేదికలపై తెలంగాణ ప్రతిభకు ప్రతీక
- ఒక మొక్క.. ఒక భవిష్యత్తు అనే సందేశం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 5 (జనంసాక్షి):** వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, కనుమరుగవుతున్న అడవులు, క్షీణిస్తున్న జల వనరులు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్న తరుణంలో ప్రకృతి పరిరక్షణను జీవిత ధ్యేయంగా మార్చుకుని వేలాది మందిలో పర్యావరణ చైతన్యాన్ని నింపుతున్న వ్యక్తిత్వం మేఘన ముసునూరి. విద్యా రంగంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఆమె, ప్రకృతి పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావిస్తూ అడవులు, జల వనరులు, జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు.

"అడవులను కాపాడితేనే భవిష్యత్తును కాపాడినట్టే" అనే సందేశంతో ఆమె చేపడుతున్న కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా విశేష ఆదరణ పొందుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె తన కార్యక్రమాల ద్వారా చాటి చెబుతున్నారు.జల వనరులు, ప్రకృతి సంపదలను కాపాడేందుకు మేఘన ముసునూరి స్థాపించిన "స్వాన్" (జల-ప్రకృతి పరిరక్షణ వేదిక) నేడు పర్యావరణ ఉద్యమానికి ప్రతీకగా నిలిచింది. జల సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ, వృక్షారోపణ, ప్లాస్టిక్ నిర్మూలన, ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ వేలాది మంది యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులను ప్రకృతి సంరక్షణ ఉద్యమంలో భాగస్వాములను చేస్తోంది.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్వాన్ సంస్థ ఆధ్వర్యంలో "అడవులను పునరుద్ధరిద్దాం -- ప్రకృతిని సంరక్షిద్దాం" అనే ప్రధాన సందేశంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. అడవుల పునరుద్ధరణ, ప్లాస్టిక్ రహిత ప్రకృతి, జీవవైవిధ్య పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, చెరువుల రక్షణ వంటి అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రకృతికి అండగా నిలుస్తున్న మేఘన ముసునూరి సేవలు తెలంగాణ గర్వకారణంగా నిలుస్తున్నాయి. విద్యావేత్తగా, సామాజిక కార్యకర్తగా, పర్యావరణ పరిరక్షకురాలిగా ఆమె అందిస్తున్న సేవలు అనేక మందికి స్ఫూర్తిగా మారుతున్నాయి. "మనకు ప్రకృతి వారసత్వంగా రాలేదు.. భావితరాల నుంచి అప్పుగా వచ్చింది. దానిని కాపాడి వారికి అందించడం మనందరి బాధ్యత" అనే ఆమె సందేశం నేటి సమాజాన్ని ఆలోచింపజేస్తోంది.



# మహిళల చేతుల్లో పార్కుల సంరక్షణ.. ఉప్పల్‌లో వినూత్న కార్యక్రమం



**ఉప్పల్, జూన్ 5 (జనం సాక్షి):** మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఉప్పల్ జోన్ యూబీడీ విభాగం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జోన్ పరిధిలోని రెండు పార్కుల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు చిలకనగర్ వార్డులోని బ్యాంక్ కాలనీ పార్క్, శక్తి సాయి నగర్ వార్డులోని గోకుల్ నగర్ పార్కుల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించారు. పార్కుల నిర్వహణ, పచ్చదనం సంరక్షణ, పరిశుభ్రత నిర్వహణ వంటి అంశాలపై సంఘాల సభ్యులకు ప్రత్యేక శిక్షణ కూడా అందించారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా మహిళా సంఘాల ప్రతినిధులకు అధికారిక వర్క్ ఆర్డర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు బాధ్యతగా వ్యవహరించి పార్కులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. మహిళల భాగస్వామ్యంతో పార్కుల నిర్వహణ చేపట్టడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కొత్త దిశ లభిస్తుందని, అదే సమయంలో మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కూడా కల్పించబడతాయని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని మహిళా సంఘాలు ముందుకు వచ్చి ఇతర పార్కుల నిర్వహణ బాధ్యతలు కూడా స్వీకరించాలని ఆకాంక్షించారు. పార్కుల నిర్వహణలో మహిళల పాత్ర పెరగడం వల్ల పరిశుభ్రత, మొక్కల సంరక్షణ, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందుతోంది. ఈ కార్యక్రమంలో యూబీడీ అధికారులు, డిప్యూటీ కమిషనర్లు, వివిధ శాఖల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. మహిళా సాధికారతను పర్యావరణ పరిరక్షణతో ముడిపెట్టి చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శప్రాయంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.



# కోహెడలో అంతర్జాతీయ సమీకృత మార్కెట్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా కోహెడలో అంతర్జాతీయ సమీకృత మార్కెట్ ను నిర్మిస్తున్నామన్నారు.239 ఎకరాలలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మార్కెట్ నిర్మాణం చేపడుతామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.కోహెడలో సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ...రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గతంలో నిలిచిపోయిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఔటర్ రింగ్ రోడ్డు,రీజినల్ రింగ్ రోడ్డు అనుసంధానంగా రవాణా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని కోహెడ ప్రాంతాన్ని ఎంపిక చేస్తామన్నారు.పండ్లు, కూరగాయలు ,పూలు ,మాంసం వ్యవసాయ ఉత్పత్తులు, కొనుగోలు అమ్మకాలు, ఎగుమతులు దిగుమతులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు. మూడు దశల్లో మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తొలి దశ పనులను వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ,జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, మార్కెటింగ్ శాఖ కమిషనర్ గోపి,మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, పలు శాఖల అధికారులు,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% రాయితీ

- రంగారెడ్డి జిల్లాలో పాత్రికేయుల హర్షం
- విద్యాశాఖ ఉత్తర్వులు జారీ
- కలెక్టర్, డీఈఓకు కృతజ్ఞతలు
- యూనియన్ నాయకులు సంతోషం వ్యక్తం
- సామాజిక సేవలో జర్నలిస్టులకు గౌరవం

**శేరిలింగంపల్లి, జూన్ 05 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న పాత్రికేయులు, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీని కల్పిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల జిల్లా పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో టియుడబ్ల్యూజే - ఐజెయు సంఘం పక్షాన జిల్లా జర్నలిస్టులంతా ఏకమై జిల్లా విద్యాశాఖ అధికారి, కలెక్టర్‌కు తమ పిల్లల విద్యాభివృద్ధి కోసం 50 శాతం రాయితీ ఇవ్వాలని వినతులు సమర్పించగా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు రాయితీని కల్పిస్తూ ప్రైవేటు పాఠశాలల్లో చదివే జర్నలిస్టుల పిల్లలకు తప్పకుండా 50 శాతం సబ్సిడీని అమలు చేయాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేశారు.

యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీం పాషా నేతృత్వంలో జర్నలిస్టులు ఈ విషయాన్ని పట్టుబట్టడంతో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయని నాయకులు తెలిపారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, డీఈఓకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు మరాటి రవి, కరుణాకర్, భాస్కర్, భార్గవ్, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టులు ఈ నిర్ణయాన్ని సామాజిక సేవగా అభినందించారు.

# నాణ్యమైన విద్యా కేంద్రాలుగా ప్రభుత్వ పాఠశాలలు

**దుద్యాల, జూన్ 5 (జనం సాక్షి):** ప్రైవేటు పాఠశాలల వ్యామోహం వీడి నాణ్యమైన విద్య అందించే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని దుద్యాల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్ అన్నారు.శుక్రవారం అల్లికన్పల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చదివించడం ద్వారా కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాము ,రమేష్, అశోక్ తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు వెంటనే తరలించాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**బొంరాస్ పేట, జూన్ 5 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రాత్రి వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తనిఖీ చేశారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా వర్షాలను దృష్టిలో ఉంచుకొని గోదాంలో ధాన్యం బస్తాలను నిల్వ ఉంచాలన్నారు.మిగిలిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట డిఆర్డిఏ పిడి శ్రీనివాస్, ఏపీడి నర్సింలు, తహసీల్దార్ పద్మావతి పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

- పిఏసి చైర్మన్ అరికపూడి గాంధీ
- గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో ప్రపంచం అట్టుడికి
- అడవుల సంరక్షణ, మొక్కల నాటకం ప్రధాన లక్ష్యం
- ప్లాస్టిక్ తగ్గించి, చెరువులు కాపాడాలి
- సైకిళ్లు వాడి ఆరోగ్యం, పర్యావరణం రక్షించాలి



**శేరిలింగంపల్లి, జూన్ 05 (జనంసాక్షి):** ప్రపంచానికి పెనుముప్పుగా మారిన పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ దానికోసం నడుం బిగించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి నల్లగండ్ల హుడా కాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై స్థానికంగా మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన, అడిషనల్ కమిషనర్ సుభద్ర, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, ఉప కమిషనర్ ఇస్లావత్ సేవియా తదితరులతో కలిసి మాట్లాడుతూ, గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో ప్రపంచం అధిక ఉష్ణోగ్రతలకు గురవుతోందని, ఎల్ నినో, సూపర్ ఎల్ నినోల వల్ల వాతావరణం మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అడవులను భారీగా నరికివేయడం వల్ల హరిత వనాలు నశించి వర్షాలు, స్వచ్ఛమైన గాలి తగ్గుతున్నాయని వివరించారు.

ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి పరిరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, చెరువులు, కుంటలు, సరస్సులు, నదులను కాపాడాలని పిలుపునిచ్చారు. భూగర్భ జలాల సమృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని, వీలైనంత మేర సైకిళ్లు వాడి ఆరోగ్యం, పర్యావరణం రక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుడా కాలనీ ప్రజలు, సిఎంసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.